18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 12 డిసెంబర్ 2024 | పేజీలు 10

## వైభవంగా ఏడు గంగమ్మలు జాతర



8లో

# మున్సిపల్ స్థలంలో ఆక్రమణల తొలగింపు

### హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు

### అప్పట్లో చక్కగా సహకరించిన అధికారులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ మున్సిపాలిటీ స్థలంలో మున్సిపాలిటీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గడిచిన అయిదేళ్ల కాలంలో అధికారమే అండగా ఖాళీ స్థలాలు. ప్రభుత్వ భూములు. చెరువులను దర్జాగా మింగేసినా అప్పట్లో అధికారులెవరూ చర్యలు తీసుకొన్న పాపాన పోలేదు. పత్రికల్లో లెక్కకు మించి కథనాలు వచ్చినా చోద్యం చూసారే కానీ గట్టిగా స్పందించలేక పోయారు. పైగా కొన్ని శాఖలు అధికారులు వీరితో మిలాఖత్ అయ్యి చక్కగా సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్లో అయితే గత పాలకులు బరితెగింపు అంతా ఇంతా కాదు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమార్కులు భరతం పట్టేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆక్రమణల తొలగింపుపై నడుంబిగించారు. వందలాది అక్రమ నిర్మాణాలను తొలగించారు. దీనిపై ప్రస్తుతం సమగ్రవిచారణ సైతం జరుగుతోంది. ఆపార్టీకి చెందిన ఓనాయకుడిపై రెండు రోజులు క్రితం కేసు సైతం నమోదైంది. ఇదిలా ఉండగా రాజీవ్‌నగర్‌లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సమీపంలో వైకాపాకు చెందిన ఓ నాయకుడు పంట కాలువతో పాటు మున్సిపల్ స్థలాన్ని దర్జాగా ఆక్ర మించి ఏకంగా వెంచర్ వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం. ఇతర ప్రాంతాలు




మిగతా 2లో

## దేశవ్యాప్తంగా ఏహెచ్‌డబ్ల్యూసీఎస్ అందుబాటుకి

### ఏపీలో విస్తరించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు

### చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**మేజర్‌న్యూస్, చిత్తూరు బ్యూరో:**

ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రాచీన వైద్య విధామైన ఆయుర్వేద వైద్య (ఆయుష్మాన్) సేవలను అందరికి అందించాలనే సంకల్పంతో, కేంద్ర ప్రభుత్వం.. సమగ్రమైన ప్రాధమిక ఆరోగ్య సంరక్షణ సంస్కరణలకు నాంది పలికిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఏహెచ్‌డబ్ల్యూసీఎస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి, మొండి రోగాలను సైతం నయం చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను విస్తరించనున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు. ప్రజలకు నిరంతర ఆరోగ్య సంరక్షణను అందిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల ప్రాముఖ్యత, అవి దేశవ్యాప్తంగా అందిస్తున్న వైద్య సేవలు, ఆంధ్రప్రదేశ్లో విస్తరిస్తున్న ఏ.హెచ్.డ్యూ.సి.యస్ పురోగతి, వివరాలను కోరుతూ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.. కేంద్ర ప్రభుత్వాన్ని లేఖ ద్వారా వివరణ కోరగా, కేంద్ర ఆయూష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాథవ్ సానుకూలంగా స్పందించినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ బుధవారం ఢిల్లీలో మీడియాకు వివరించారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలు ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు, 11274ఏహెచ్‌డబ్ల్యూసీఎస్ మందిరాలను దేశవ్యాప్తంగా నిర్మించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఏపీలో 126 ఏహెచ్‌డబ్ల్యూసీఎస్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారాయన. ఇప్పటికే కాకినాడ జిల్లాలో 309.43 లక్షలతో 30 శాతం పనులు పూర్తి చేసారని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, విశాఖపట్నం జిల్లాలో నిర్మాణం దశలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నిర్మాణానికి సంబంధించి 814.25 లక్షల వ్యయంతో 80 శాతం పనులు పూర్తి అయినట్లు ఆయన వెల్లడించారు. ఉన్నత ఆశయంతో నిర్మితమవుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను చిత్తూరు పార్లమెంటుకు తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు.

## అభివృద్ధికి అర్థం చెబుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే నాని

**యర్రవారిపాలెం, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలలో గత పాలకులు వచ్చిన పాపాన పోలేదు. ఆ ప్రాంతాలలో ఉన్న పంచాయతీలలో మౌలిక వసతులు కూడా పట్టించుకోలేదు. గత పాలకుడి నిర్లక్ష్యం మారుమూర

మిగతా 2లో




## విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల ఉపకరణాల నమోదుకు గుర్తింపు శిబిరాలు

### జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ సంస్థ అలెంకో సంస్థ ద్వారా ఈనెల 17 నుండి 24 వరకు జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ఉపకరణాల నమోదుకు గుర్తింపు శిబిరాలను నిర్వహించనున్నట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 8 రోజుల పాటు శిబిరాలను నిర్వహిస్తారని, ఇందులో భాగంగా 17వతేది చిత్తూరు పి.సి.ఆర్ ప్రభుత్వ పాఠశాలలో, 18నఎస్‌ఆర్ పురం జెడ్పి హైస్కూల్‌లో, 19న పూతలపట్టు జెడ్ పి హైస్కూల్‌లో, 20న నగరి పిసిఎన్ ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో, 21న పుంగనూరు వేంకటేశ్వర టెంపుల్ వెనుక గల బిఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో, 22న పలమనేరు జెడ్‌పి హైస్కూల్‌లో, 23న కుప్పం ఆర్‌టిసి బస్ స్టాండ్ దగ్గర గల రాజ వారి పార్క్‌లో 24న రామకుప్పం జెడ్‌పి హైస్కూల్‌లో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిబిరాలకు హాజరగు అభ్యర్థులు 2 సెట్లు ధృవీకరణ పత్రాలను తీసుకు రావాలని అందులో విభిన్న ప్రతిభావంతులు ఉపకరణాల దరఖాస్తుకు వికలత్వ ఫోటోలు 4, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్, యూడిఐడి కార్డు, రశీదు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాలు, వయో వృద్ధుల ఉపకరణాలకు ఫోటోలు 4, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రాలు తీసుకుని దగ్గరలో సౌకర్యంగా ఉన్న శిబిరాలకు హాజరై ఉపకరణాల కోసం నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ స్థలంలో ఆక్రమణల తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

వారికి విక్రయాలు చేశా రు. దీనిపైనా ఎన్నో కథనాలు వచ్చినా అధికారులు ఏమాత్రం స్పందించిన పాపాన పోలేదు. దీనిపైనా పలువురు రైతులు, స్థాని కులు ఫిర్యాదులు చేయటంతో దీంతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు మున్సిపల్ స్థలంలో ఆక్రమణల పైన చర్యలు చేపట్టారు. ఆక్రమణలను తొలగించి సదరు స్థలంలో ఆక్రమణల కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డును ఏర్పాటు చేశారు. అయితే తెలియకుండా స్థలాలను కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.. అయితే గత ప్రభుత్వంతో అంటగాకిన కొందరు అధికారులు, ఓ శాఖ ద్వారా ఇదే పనికి కొన్ని షరతులతో అప్పట్లో అనుమతి ఇచ్చినట్లు చెబుతున్నారు. దీనిపై పలువురు కొనుకోలు దారులు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## మార్కెటింగ్ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని తల్వాయిపాడు గ్రామం సమీపంలో నూతనంగా




రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మార్కెటింగ్ ప్రారంబించా రు. ఇందులో భాగంగ పెళ్లకూరు బి.ఆర్.డి.ఎస్ రైతు ఉత్పత్తి దారుల సంఘము డైరెక్టర్ కట్టా బాలసుబ్రమణ్యం, బిఆర్ డిఎస్ సంస్థ కార్యదర్శి సంగీతం చంద్రశేఖర్ ఇరువురు కలిసి తల్వాయిపాడు గ్రామం సమీపంలో కూరగాయల సేకరణ కేంద్రాన్ని వాటిని నిల్వఉంచెందుకు కోల్డ్ స్టోరేజ్‌ను ఉన్నతాదికారులు ప్రారంభించారు. నాభార్డ్ జిల్లా మేనేజర్ డా బాబు మాట్లాడుతూ దాలరీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఈ కూరగాయల సేకరణ కేంద్రాన్ని, కోల్డ్ స్టోరేజ్‌ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు.సూళ్లూరుపేట డివిజన్ పరిదిలోని ఆరు మండలాల కూరగాయాలు,పండ్లు పండించే రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు అన్నారు. తల్వాయిపాడు సమీపంలో ఉన్న చెన్నై,బెంగళూరు, తిరుపతిలో ఉన్న కూరగాయల మార్కెట్‌ల రోజు వారి రేట్లు అనుసరించి రైతులకు అందచేయ డం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ నాయుడుపేట అధికారి కె.శారద,పెళ్ళకూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణా,నాయుడుపేట వ్యవసాయ శాఖ అధికారి జె.గణేష్,సమూనితి ఫైనాన్సియల్ ప్రతినిధులు రష్యంత్, ఎఫ్.పి.ఓ రైతులు పాల్గొన్నారు.

## గంట జగదీష్ కుటుంబానికి బాస్ పరామర్శ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోనిగంటవూర్‌కు చెందిన గంటా జగదీష్ కుటుంబాన్ని



బుధవారం ఉదయం బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్ ఆధ్వర్యంలో బాస్ అధ్యక్షులు రూపేష్, కార్యదర్శులుదైవప్రసాద్, జిల్లేడు అరుణ్, గాజుల చంద్ర, కిరణ్,పి జె సిబాబు, సలహా సంఘ సభ్యులుదాతల సమక్షంలో వారి నివాసానికి వెళ్లి రూ.53,632లు ఇవ్వడం జరిగిందన్నారు. సంఘం తరపున సేవా కార్యక్రమాల్లో భాగంగా అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, కోటి, శ్యామ్, నరేష్, హరీష్,జగ్గా,శ్రీధర్, అమ్ములు, రజని, శబరి, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, పుష్పాల వెంకటేశ్వర్లు, జగదీష్, రామ్‌జయం, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## ఎస్ఎం కృష్ణ మృతికి జనసేన నివాళులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాజకీయ కురువృద్ధుడు కర్ణాటక మాజీ సీఎం ఎస్.ఎం కృష్ణ మంగళవారం తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న(92) కృష్ణ బెంగళూరులోని తన నివాసంలో తెల్లవారుజామున 2 గంటల 45 నిమిషాలకు కన్ను మూశారని ఆయన కుటుంబ సభ్యులుతెలిపారు.ఆయన మృతి పట్లజనసేన పార్టీ ఇంచార్జ్, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ నాయకురాలు చైతన్య ఆది కేశవులు మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పగడాల ప్రవీణ్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అర్థం చెబుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే నాని

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల అభివృద్ధికికి నోచుకోలేదు. కానీ పులివర్తి నాని గెలిచిన 6 నెలలలోనే ఆ ప్రాంత వాసులు కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేబడుతున్నారు. అందులో భాగంగానే భాకరాపేట నుండి ఎలమందకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి అభివృద్ధికి అర్థం చెబుతున్నారు పులివర్తి నాని. అంతే కాకుండా స్వయంగా రోడ్ విస్తరణ పనులను స్థానిక నాయకులు అధికారులతో కలసి పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్‌కు రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత లోపించిన, అశ్రద్ధగా వ్యవహరించిన కాంట్రాక్టు పనులను రద్దు చేసేందుకు కూడా వెనకాడనని వారికి హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారులు కూడా బాధ్యతగా మెలిగి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### మాయమైన నగలపై విచారణ జరిపి
## దోషులను శిక్షించండి

**శ్రీకాళహస్తి గంగమ్మ భక్తులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పెళ్లిమండపం గంగమ్మ నగలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల కొత్త కమిటీ, భక్తులు కోరుతున్నారు. గత పూర్వీ కులకాలము నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో వచ్చే ఏడు గంగలు జాతరకు చాలా ప్రాముఖ్యత ఉంది. శ్రీకాళహస్తిలో కాపురముండి విదేశాలకు వెళ్లిన ఎన్నారైలు భక్తులు దాతలు పెళ్లి మండపం గంగమ్మకు ఇచ్చిన 70 కేజీలు వెండి, 50 నుండి 60 సవర్లు బంగారు ఆభరణాలు నగలుతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించేవారు. అయితే 2024సంవత్సరం డిసెంబర్ పెళ్లి మండపం గంగమ్మ నగలు అలంకరించకనే గిల్టు నగలతో భక్తులకు దర్శనమించారు. పెళ్లి మండపం గంగమ్మ జాతర పేరుతో విరాళాలు సేకరించిన డబ్బులు. వస్తువులు. దాతలు ద్వారా సమర్పించిన సుమారు కోటి రూపాయలు విలువ చేసే ఆభరణాలు మాయమైనట్లు తెలుస్తున్నది. గత ఐదేళ్ల పరిపాలనలో పాతకమిటీ సభ్యులు విచ్చలవిడిగా తమ సొంత ఖర్చులకు, తప్పుడు పనులకు పాల్పడి గంగమ్మ ఆభరణాలు ఇతర ప్రాంతాల్లో విక్రయించి తమ జల్సాలకు ఖర్చు చేసుకున్నట్లు శ్రీకాళహస్తి ప్రజలు చర్చించు కుంటున్నారు. తొందరలో గంగమ్మ నగలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తారని గంగమ్మ కమిటీ సభ్యులు తెలియజేశారు.

### బీజేపీ కక్షసాధింపును నిరసిస్తూ
## రౌండ్ టేబుల్ సమావేశం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కేరళలోని కమ్యూనిస్టు వామపక్ష ప్రభుత్వం పట్ల, ప్రజల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు వైఖరి తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు అన్నారు. కేరళ రాష్ట్రా నికి కేంద్రం బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతు, మహిళా శ్రామిక కార్మిక ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో జిల్లా పలమనేరు సీఐటీయూ ఆఫీస్‌లో కుల వివక్ష వ్యతిరేక



పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరి గింది. ఓబుల్ రాజు సిఐటియు అధ్యక్షులు గిరిధర్ గుప్తా, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, ఈశ్వర్ మాట్లాడుతూ కేరళలోని వామపక్ష ప్రభుత్వం విద్య వైద్యం స్థానిక సంస్థలకు అధికారులు నిధులు రైతులకు గిట్టుబాటు ధరలు కార్మికులకు కనీస వేతనాలు చౌక డిపోల ద్వారా ప్రజలకు 16 రకాల నిత్యవసర వస్తువులు అందిస్తు ఆదర్శవంతమైన పాలన అందిస్తుందన్నారు. ఆ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వరదలకు కొండ చర్యలు ఇరిగిపడి వేలాదిమంది చనిపోయారని వేలకోట్ల రూపాయల నష్టం జరిగిందని దీనిపై ప్రపంచం అంతా స్పందించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇలాంటి సమయంలో కేరళ ప్రజలకు ప్రభుత్వానికి అన్ని ప్రాంతాల ప్రజలంతా సంఘీభావం తెలిపారాని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## 18న అప్రెంటిస్‌షిప్ అభ్యర్థులకు డిపోల అలాట్మెంట్

**ఆర్టీసీ డిపిటిఓ జగదీష్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నుంచి ఏపీఎస్ఆర్టీసీ నందు అప్రెంటిస్ షిప్ చేయడానికి ఎంపిక కాబడిన 62 మంది అభ్యర్థులు ఈనెల 18వ తేదీన ఉదయం 10గంటలకు తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం (రీజినల్ మేనేజర్ కార్యాలయం) నందు హాజరుకావాలని ఇంచార్జ్ జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) జగదీష్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఐటిఐ చదివి,ఉత్తీర్ణులై అప్రెంటిస్షిప్‌కు ఎంపికైన అభ్యర్థులు మెకానిక్ డీజిల్ 39, మెకానిక్ మోటార్ 2, ఎలక్ట్రీషియన్ 17 మంది, వెల్డర్ ఒక్కరు, పెయింటర్ ఒక్కరు,ఫిట్టర్ ఇద్దరితో కలిపి మొత్తం 62 మంది వారి యొక్క గుర్తింపు పత్రాలతో జిల్లా ప్రజారవాణా అధికారి కార్యాలయానికి హాజరుకావాలని డిపిటిఓ జగదీష్ లియజేశారు.

# అన్నదాతలకు అండగా వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 13వ తారీకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద "అన్నదాతలకు అండగా" వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న నిరసన కార్యక్రమ పోస్టర్లను పలమనేరు మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడ ఆదేశాల మేరకు పలమనేరు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పోస్టర్లను ఆవిష్కరించిన పలమనేరు నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి రైతు పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. ఆర్భాటంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర అమలు కావడం లేదన్నారు. దళారీలు, మిల్లర్లు కలిసి రైతులను దోపిడీ చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్‌లో పోటీ పెంచి రైతుకు మద్దతుధర అందేలా చూసింది. కరెంట్ ఛార్జీలు పెంచింది, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదు ఇలాంటి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. చిత్తూరు పట్టణంలో జరగబోవు ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ రైతులందరూ పెద్ద ఎత్తున వచ్చి పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని పలమనేరు మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండి సుధా,ఎస్ కే ఎస్ జాఫర్, కమల్, కోదండ రామయ్య, రఘునాథ్, నరేష్, ముజ్జు, రహీమ్ ఖాన్, హైదర్, శ్యాం సుందర్ రాజ్, రవి, హేమంత్, హరీష్ పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ లోకనాథం పిళ్ళై రైతులను కోరారు. రైతుల సమస్యలు తీర్చడం కోసం రెవిన్యూ అధికారులు గ్రామాలకు వస్తున్నారని సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా మూడో రోజు బుధవారం తాసిల్దార్ ఆధ్వర్యంలో ఉదయం 56కనికాపురం, మధ్యాహ్నం రిపుంజ రాజపురం గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులను భూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతు సమస్యలకు సంబంధించి 5 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకనాథ పిళ్ళై, డిటి రవికుమార్, కంప్యూటర్ ఆపరేటర్ అజిత్ సర్వేర్ వీఆర్వో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## చెంగాళ్ళమ్మ సన్నిధిలో సైంటిఫిక్ అడ్వైజర్ జి. సతీష్ రెడ్డి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో కాళంగినది తీరాన వెలసి ఉన్న చెంగాళ్ళమ్మను దర్శించుకునేందుకు ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ, రక్షా మంత్రికి సైంటిఫిక్ అడ్వైజర్ జి. సతీష్ రెడ్డి బుధవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి, బి.ప్రసన్నలక్ష్మి, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే అమ్మవారికి పూజలు నిర్వహించిన తరువాత వేద పండితులచే ఆశీర్వచనము, అమ్మణ్ణి తీర్థప్రసాదాలను అందజేశారు.



## రెండు బైకులు ఢీ... వ్యక్తి మృతి



**తడ, మేజర్‌న్యూస్:** తడప్రాంతంలోని పున్నమి రెస్టారెంట్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర బుధవారం జరిగిన ప్రమాదంలో తడ బీసీ కాలనీకి చెందిన పృథ్వి చంగాలం (59) మృతి చెందాడు. పృథ్వీచంగాలం బైక్‌పై బోడిలింగాలపాడు క్రాస్ రోడ్ వద్ద యూటర్న్ చేసుకుంటుండగా సూళ్లూరుపేట నుండి చెన్నైకు వెళ్లే మరో బైక్ అతి వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయం, ఒంటిపైన గాయాలు కావడంతో స్పృహతప్పి పడిపోగా స్థానికులు, కుటుంబ సభ్యులు 108 లో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై సుందరం మెడికల్ ఫౌండేషన్ హాస్పిటల్లో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుని కుమారుడు పృథ్వీ శ్రీధర్ తడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఈనెల 1న రోడ్డు ప్రమాదంలో మోత రంగనపల్లికి చెందిన గజేంద్ర యాదవ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని గజేంద్రయాదవ్ కుటుంబాన్ని అఖిలభారతీయ యాదవసంఘం జిల్లా అధ్యక్షురాలు కవితా సురేష్, ప్రధాన కార్యదర్శి నవీన్, భాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కవితా సురేష్ యాదవ్ మాట్లాడుతూ గజేంద్ర యాదవ్ పిల్లల భవిష్యత్తు కోసం సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు అన్నా రామచంద్రయాదవ్ ఆదేశాల మేరకు ఫిక్స్ డిపాజిట్ కోసం ఇద్దరు బాలికలకు రూ.1,50,500లు అందజేశామన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా యాదవసాధికారక సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, హరీష్, జ్యోతి, ప్రతిభ, నాగయ్య, కృష్ణమూర్తి అశోక్ యువరాజ్ మురళి పాల్గొన్నారు.



## గీతా జయంతి సందర్భంగా భగవద్గీత పారాయణం

**పాకాల, మేజర్‌న్యూస్:** గీతా జయంతి సందర్భంగా పట్టణంలోని రామకృష్ణ మందిరంలో అభిషేకం, పూజ, భగవద్గీత పారాయణం జరిగాయి. ప్రతిరోజు భగవద్గీత పారాయణం ఒక్కో శ్లోకం చొప్పున జరుగుతుందని కానీ నేడు గీతా జయంతి సందర్భంగా 700శ్లోకాల పారాయణం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కొరకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, తమ ప్రాంతంలో సంబంధించిన భూ సమస్యలుంటే రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవచ్చునని తిరుపతిఅర్బన్ మండలం తహసిల్దార్ భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం తిరుపతిలోనే అక్కారంపల్లి పంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించినవి, ఇతరత్రా 87 అర్జీలు అందాయి. ఈ రెవెన్యూ సదస్సులో రెవిన్యూ అధికారు లు సర్వే ఇన్స్పెక్టర్ కృపాకర్, డిప్యూటీతాహసిల్దార్లు కిరణ్, రామచంద్రయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమ్మ, మండల భూ సర్వేయర్ జగదీష్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ సాహిత్యానికి భారతి సేవలు ఎనలేని : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ సాహిత్యానికి సుబ్రహ్మణ్య భారతి ఎనలేని సేవలు అందించారని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి అన్నారు. ప్రముఖ కవి, పాత్రికేయుడు, సంఘ సంస్కర్త మహాకవి సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా బుధవారం సంస్కృతి వర్సిటీలో భారతీయ భాష ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అద్దంకి ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డా.గాలి గుణశేఖరన్, ప్రొ.ఎస్.దక్షిణామూర్తి, ప్రొ.జి. శంకర్ నారాయణన్‌లు హాజరు కాగా విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి కలిసి సుబ్రహ్మణ్య భారతికి నివాళులర్పించారు. వైస్-ఛాన్సలర్ ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టుకోడానికి, భారతీయ భాషలను రక్షించడం, ప్రోత్సహించడం మనందరి భాధ్యత అని తెలియజేశారు. డా.గాలి గుణశేఖరన్ మాట్లాడుతూ తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న సుబ్రహ్మణ్య భారతి ఆశయ స్ఫూర్తిని కొనియాడారు.




తమిళ సాహిత్యానికి భారతి చేసిన కృషిని, మహిళా సాధికారత, జాతీయ ఐక్యతపై ఆయన నొక్కిచెప్పారు. భారతి బహుభాషా సాహిత్య మేధావి, ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శకుడిగా ఆయన పాత్రపై ప్రొ.జి.శంకర్ నారాయణన్ ప్రత్యేక ప్రసంగం చేశారు. సమకాలీన భారతదేశంలో భారతి ఆదర్శాల ఔచిత్యాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రైతు ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్
### టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వైకాపా పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి రైతు ద్రోహి అని టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా నాయకులు ఈ నెల 13వ తారీకు నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట రైతులకు నిరుద్యోగ యువతకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో టీడీపి కూటమి ప్రభుత్వం విఫలమైందని నిరసన వ్యక్తం చేసే కార్యక్రమాన్ని చేపట్ట దలచారు, కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో గత ఐదు సంవత్సరాల కాలంలో రైతులకు, నిరుద్యోగ యువతకు ఏ విధమైన న్యాయం చేశారో తెలపాలని, వ్యవసాయ కార్యాలయాలు మూసివేసి ఉద్యాన శాఖ ద్వారా ఇస్తున్న సబ్సిడీ పరికరాలు, సబ్సిడీ పథకాలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ డ్రిప్ పరికరాలు నిలిపివేయడంతో పాటు రైతుల భూములను కాజేయడంలో భాగంగా రీ సర్వే పేరుతో అక్రమ సర్వేలు చేయించి రైతుల భూముల అన్యక్రాంతానికి పాల్పడ్డారని, గత వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు అన్ని వైకాపా కమిషన్‌ల తాకిడికి భయపడి ఇతర రాష్ట్రాలకు పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న డాక్టర్‌ను బదిలీ చేయండి

### బీజేపీ నాయకులు వాకాటి సంపత్ కుమార్ డిమాండ్

**వాకాడు, మేజర్‌న్యూస్:** గత 6సంవత్సరాలుగా నిడిగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే చోట పని చేస్తున్న డాక్టర్ రామకృష్ణను వెంటనే బదిలీ చేయాలని వాకాడు మండల బిజెపి నాయకులు నిడుగుర్తి మాజీ సర్పంచ్ వాకాటి సంపత్ కుమార్ జిల్లా ఉన్నతాధికారులను కోరారు. సుమారు 30 గ్రామాల ప్రజలకు వైద్యం అందించవలసి ఉండగా సిబ్బందిని ఇబ్బంది పెడుతూ ముఖ్యంగా మహిళా సిబ్బందిని వేధిస్తూ, రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిత్యం గొడవలు సృష్టిస్తూ అందులో ఆనందం వెతుక్కునే వ్యక్తిలా ప్రవర్తించడం ఇతని నైజం అన్నారు. తగాదాలు జరిగినప్పుడు సర్దుబాటు చేయడానికి వెళ్లే ప్రజా ప్రతినిధులపై, పెద్ద మనుషులపై పోలీసులకు ఫిర్యాదులు చేయడం ఇతనికి పరిపాటయింది. వైద్యం తెలియక పసిబిడ్డ ప్రాణాన్ని పోగొట్టాడు. గతంలో వాకాడు సీఐ మందలించినా ఇతనిలో మార్పు లేదు. హాస్పిటల్‌లో, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే ఈయన గౌరవప్రదమైన డాక్టర్ వృత్తికే కళంకం. ఇప్పటికి మూడు సార్లు విచారణ కమిటీలు వచ్చి విచారణ జరిపినా వారిని ప్రలోభ పరిచి తనకనుకూలంగా రిపోర్ట్ రాయించు కునే ఘనుడీయన. ప్రజాగ్రహానికి ముందే ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డా.రామకృష్ణను వెంటనే బదిలీ చేయాలని జిల్లా వైద్య శాఖాధికారిని వాకాటి సంపత్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.




## భగవద్గీత వ్యక్తిగత వికాసానికి దోహదం : ప్రిన్సిపాల్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భగవద్గీతను పఠనంగా అలవర్చుకోవాలని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలియజేశారు. బుధవారం కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన గీతా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి దిక్సూచిని ప్రిన్సిపాల్ అన్నారు. సంస్కృతం అధ్యాపకుడు డా.కె. కోటేశ్వరయ్య మాట్లాడుతూ వేదానికి ఓంకారం ఎలాగో నేటి తరానికి భగవద్గీత కూడా అలాగే అని, మానవ సమాజానికి భగవద్గీత ఆవశ్యకతను చక్కగా వివరించారు. భగవద్గీతలోని 17వ అధ్యా యంలోని శ్లోకాలను విద్యార్థులు కంఠస్థం చేసి చూడకుండా చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని విద్యార్థులను అభినందించారు. తెలుగు విభాగాధిపతి డా. ఎం మాదన్న, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.పరమేశ్వర, తెలుగు అధ్యాపకులు డా.జె.కొండలరావు,డా. పి.శివకుమార్, డా.ఎస్.వసంతకుమారి తమ ప్రసంగాలతో విద్యార్థుల కు చక్కని సందేశం అందించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించి విజేతలకు బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీలో వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ పథకం అమలుపై వివరాలు తెలపండి : ఎంపీ మద్దిల

**తిరుపతి రెవిన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఒన్ నేషన్ ఒన్ రేషన్ కార్డ్ పథకం అమలు గురించి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో వివరాలు కోరారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద మంజూరు చేసిన, కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలు, రాష్ట్రంలో పథకం కింద నిర్ణయించిన లక్ష్యాలు ఏ మేరకు ఫలితాలనిచ్చాయి, రాష్ట్రంలో లక్షిత లబ్ధిదారులు ప్రయోజనాలను పొందేలా ప్రభుత్వం తీసుకున్న చర్యలు గూర్చి వివరించగలరు అంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా సమాదానం ఇస్తూ దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ఒన్ నేషన్ ఒన్ రేషన్ కార్డ్ పథకం, ప్రధాన్ మంత్రీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా సుమారు 80 కోట్ల మంది లబ్ధిదారులకు దేశంలో ఏ చౌక దుకాణం (రేషన్ షాప్) నుంచి వారి హక్కులున్న రేషన్ తీసుకోవడానికి సౌలభ్యం కల్పించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా, లబ్ధిదారులు ఉపయోగంలో ఉన్నటువంటి తమ రేషన్ కార్డ్ బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా దేశంలోని ఏ చౌక దుకాణం (రేషన్ షాప్) నుంచి అయినా రేషన్ తీసుకోవచ్చని అన్నారు. ఈ సౌకర్యం



వలన ముఖ్యంగా వలస కార్మికులకు లబ్ది చేకూరిందని ఏ రాష్ట్రంలో ఉన్నా రేషన్ పొందగలుగుతున్నారని తెలిపారు. ఒన్ నేషన్ ఒన్ రేషన్ కార్డ్ పథకం ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పూర్తి స్థాయిలో అమలులో ఉందని ప్రధాన్ మంత్రీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన లబ్ధిదారులను కవర్ చేస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 158 కోట్లకు పైగా పోర్టబిలిటీ లావాదేవీలు జరిగాయని ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం కింద 16.12 కోట్ల పోర్టబిలిటీ లావాదేవీలు నమోదు అయ్యాయని తెలిపారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగంగా ఈ పథకం దేశ వ్యాప్తంగా అమలవుతున్న కారణంగా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు కేటాయించబడలేదని తెలిపారు. ఈ-పోస్ సిస్టమ్ ద్వారా బయోమెట్రిక్ ధృవీకరణను నిర్వహించడం వల్ల అవకతవకలను నివారించడం జరిగిందని తద్వారా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ అందిచడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం లబ్ధిదారులందరికీ ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తోందని తద్వారా వారి హక్కులను సక్రమంగా పొందేందుకు వీలు కల్పిస్తోందని తెలియజేశారు.

## ప్రతి రైతూ ఈ క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంను చేయించుకోండి



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి రైతు తను వేసిన వరి పంటను, ఇతర పంటలను ఈ క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంను చేయించుకొని పంట నష్టపోయిన సమయం లో ఫసల బీమా పొందేందుకు రైతులు ఈ క్రాఫ్ చేయించుకోవాలని బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి జ్యోతిర్మయి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ 2024- 25 సంవత్సరమునకు ఇన్సూరెన్స్ ప్రీమియం వరి కి రూ.630ల వేరుశెనగ కి రూ.450లు చెల్లించాలి. తిరుపతి జిల్లాకు వరి పంట విలేజ్ యూనిట్‌గా, వేరుశనగ మండల్ యూనిట్ గా నోటిఫైడ్ పంటలుగా ప్రకటించ బడినది. దొరవారి సత్రం మండలం నందు ఎక్కువ వరి పంట ఉన్నందున రైతులందరూ ఈ క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియంను చెల్లించి పంట నష్టపోయిన సమయంలో ఫసల్ బీమా పొందేందుకు అర్హులు కావాలని తెలపడం అయినది. వరి పంటకు ప్రీమియం చెల్లించాల్సిన చివరి తేదీ డిసెంబర్ 31 2024, వేరుశెనగ కు డిసెంబర్ 15 2024.ఈ ఫసల్ బీమా లో ప్రీమియం చెల్లించుటకు రైతులు ముందుగా సంబంధిత ఆర్ఎస్కే స్టాఫ్ ను కలిసి ఈ -పంట నందు నమోదు అయ్యి పంట ధృవీకరణ సర్టిఫికేట్ తీసుకోవాలి.సర్టిఫికెట్ తో పాటు పొలమునకు సంబంధించి పాసబుక్ లేదా సర్వే నెంబర్ ఉన్న అగ్రిమెంటు ఆధార్ జెరాక్స్ బ్యాంక్ పాసుబుక్ తీసుకుని సిఎస్‌సి సెంటర్‌ను సంప్రదించి ప్రీమియంను చెల్లించవలెను. రైతులు 2024 సంవత్సరం అక్టోబర్ నుంచి క్రాప్ లోన్ తీసుకుని ఉంటే బ్యాంకు నందు కూడా ప్రీమియంను చెల్లించవచ్చు. కౌలు రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలంటే విఆర్ఓ కలిసి కౌలు రైతు సర్టిఫికేట్ ను తీసుకుని ఈ -పంట నందు నమోదు అయ్యి పంట ధృవీకరణ పత్రం తీసుకుని, ఆధార్, బ్యాంక్ పాసుబుక్ తీసుకుని సి ఎస్ సి సెంటర్ కు వెళ్ళాలని తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## భగవద్గీత మానవాళి సుభిక్షితకు మార్గదర్శకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత మానవాళి సుభిక్షతకు మార్గదర్శకమని మలయాళ సద్గురు సేవా సమాజం నిర్వాహకులు విద్యా సరస్వతి నందగిరి తెలి పారు. కపిల్ తీర్థం రోడ్డులోని మర్యాద సద్గురు సేవా సమాజంలో బుధవారం గీత జయంతి వేడుకలు సము ద్రాల దసరది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు భగవద్గీతకు అర్చనలు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేరళ మలయాళ స్వామి చిన్న వయసు నుంచి దేశ మంతుట పర్యటిస్తూ గీతోఉపదేశాన్ని చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో అయన తిరుమలకు వచ్చి గోగర్భం సమీపంలో దాదాపు 15 ఏళ్ల పాటు ఆయన తపస్సు ఆచరించి శ్రీకృష్ణుని ప్రబోధించిన గీత సారాన్ని లోకానికి ప్రబోధించాలని గుర్తు చేశారు. అయన శిస్యులు ఆనాటి నుంచి మార్గశిర మాసం శుద్ధ ఏకాదశి రోజున గీతా జయంతిగా జరుపుకుంటూ భగవద్గీత ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తున్నామని తెలియజేశారు. మానవుడు సంపూర్ణ జ్ఞానం పొందాలన్నా,భవసాగరాన్ని దాటాలన్న భగవద్గీతను సంపూర్ణంగా అనుసరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపీనాథ్ రెడ్డి, కొట్టె సుబ్రహ్మణ్యం రెడ్డి, సిద్ధారెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## పెండ్లి మండపం పొన్నాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలో వైభవంగా జరుగుతున్న ఏడు గంగమ్మలు జాతరను పురస్కరించుకొని బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు గంగమ్మను దర్శించుకున్నారు. పెండ్లి మండపం కార్యా నిర్వహణ కమిటీ సభ్యులు కాసరం రమేష్ , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని అందరికీ శుభాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారిని కే,నర్మదా ఆధ్వర్యంలో పలు దుకాణాలలో అకాస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణం లోని పలు ప్రాంతాల్లో ఉన్న కిరాణా షాపుల తో పాటు బేకరీల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ కె. నర్మదా దుకాణదారులు ఫుడ్ లైసెన్సులు కచ్చితంగా తీసుకోవాలని దుకాణంలోని సామగ్రి తో పాటు తినుబండారాలను మరియు వాటి యొక్క నాణ్యతను పరిశీలించారు. తయారు చేసే మిఠాయిల్లో నాణ్యత పరిమాణాలతో కూడిన సామాగ్రిని వినియోగించాలని ఆమె దుకాణదారులకు సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుసరించిన యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు..

## భక్తులకు ఉచిత అన్నదానం



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వీరభద్ర స్వామి వారి ఆలయ మూడవ వార్షికోత్సవ కార్యక్రమం నగరంలోని స్థానిక పొన్ని అమ్మ గుడి వీది నందు జంగమ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా నాయకులు మాజీ శాశన సభ్యులు సీకే.బాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన భక్తులకు, పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు-ఎమ్మెల్యే నెలవల




**తడ, మేజర్‌న్యూస్:** భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ప్రజలు, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గం లోన తడ మండలం కారూరు పంచాయతీ నందు గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్లో నమోదు చేస్తామన్నారు. సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అన్నది ఫోన్ కి మెసేజ్ వస్తుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ సంతకం చేయడం జరిగిందని, దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు. గ్రామ రెవిన్యూ అధికారులంతా రెవెన్యూ సదస్సులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు ప్రజలు నేరుగా వచ్చి తమ విన్నత పత్రాల ద్వారా రికార్డుల్లో పరిస్థితి తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శరత్ బాబు, ఎం ఈ ఓ మల్లికార్జున రావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, సెల్వం, బొమ్మన శ్రీధర్, టి కె శ్రీనివాసన్, నీలకంఠం, జీవా, కళానిధి, టి కె రవి, శివాజీ,దేశప్పన్, రామ్మూర్తి, శ్యాంరెడ్డి, చంద్రయ్య, చెంచురామయ్య, సుందరం, జైపాల్, ఏడుమలై, రమేష్, చంద్రన్, కళ్యాణి, రాజన్, అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి



**పలమనేరు మేజర్ న్యూస్ :** భగవద్గీత శ్రీకృష్ణుడు అర్జునుని నిమిత్తంగా చేసుకునిలోకానికి ఉద్బోధించిన మహా గ్రంథ కుసుమం 700 శ్లోకాల భగవద్గీత ప్రజలకు ఒక దిక్సూచి మానవుడు ఎలా జీవించాలి కర్మ సిద్ధాంతము ఇలా మొదలైన అన్ని విషయాల గురించి కూలంకషంగా వివరించి చెప్పే భగవద్గీత శ్రీకృష్ణుడు బోధించి ఐదువేల నూరు సంవత్సరాలు కావస్తోంది. బుధవారం భగవద్గీత జయంతి సందర్భంగా.... పలమనేరు జవిళి వీధిలోని శ్రీ కోదండరామ స్వామి భజన మందిరం నందు శ్రీకృష్ణునికి భగవద్గీతకు హారతి ఇచ్చి భగవద్గీత వైశిష్టాన్ని వివరించి చెప్పారు.ఎల్లంపల్లి నరేంద్రబాబు ఈ కార్యక్రమాన్ని నడిపించగా మిలటరీ సిద్దయ్య. ప్రకాష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావాన్ని జయప్రదం చేద్దాం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్య లో సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడచిననూ హిందువులకు తమ దేవాలయాలను తాము నిర్వహించు కునే స్వతంత్రత నేటికి రాలేదని, హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ దార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ చట్ట సవరణ చేయాలని, విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టినదని ఇందులో భాగంగా విజయవాడలో 2025 జనవరి 5 న హైందవ శంఖారావం ఏర్పాటు చేయడమైనదని, ఈ కార్యక్రమానికి ప్రతి హిందువు పాల్గొని, లక్షలాది మందితో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా హైందవ శంఖారావం బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంధోడి ప్రవీణ్, కడియాల మనోహర్, జీవన్ ప్రకాష్, చిన్నా,శేఖర్, మునీష్, గణేష్, హరీష్ రాయల్ విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో రెవెన్యూ సదస్సులకు వచ్చిన అర్జీలు 652

**- గ్రామాల అభివృద్ధికి పట్టుకొమ్మలు ఈ రెవెన్యూ సదస్సులు**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భూ పత్రాలు సక్రమంగా ఉంటే రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులని జిల్లా వ్యాప్తంగా జరుగుచున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి బుధవారం తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఏర్పేడు మండలం, వికృతమాల గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతులు, ఇతరులు ముందుకు వచ్చి వారి యొక్క భూ తగాదాలకు, రెవెన్యూ సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ తడ మండలం గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ అవకాశాన్ని సదరు గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 47 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేడు జరిగిన రెవెన్యూ సదస్సులో స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు నియోజక వర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 4571 అర్జీలు అందాయని అందులో నేడు 652 అర్జీలు వచ్చాయని అందులో ల్యాండ్ గ్రాభింగ్ పై -12, రీ సర్వే పై -21, ఫామ్ 22 ఏ పై -83, హౌస్ సైట్స్ పై 98 ఆర్ ఓ ఆర్ పై -289, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్స్ పై -40, ఇతర విషయాల సంబంధించి - 81 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన 19 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# జర్నలిస్టులపై దాడి అమానుష చర్య

**- దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలి : ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులపై విచక్షణారహితంగా దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబుపై హత్యాచారయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ), వామపక్ష, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరంలో మంగళవారం టీవీ9, సుమన్ టీవీ ప్రతినిధులపై మోహన్ బాబు, ఆయన అనుచరులు చేసిన దాడిని నిరసిస్తూ చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద చిత్తూరు నగరంలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు, వామపక్షాల నేతలు దళిత సంఘాల ప్రతినిధులు బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టుల నిరసన కార్యక్రమంతో చిత్తూరులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది ఈ సందర్భంగా జర్నలిస్ట్, వామపక్ష, ప్రజా సంఘ నేతలు మాట్లాడుతూ సినీ నటుడు మోహన్‌బాబు జర్నలిస్టులపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్ట్ అయ్యప్ప మాల ధరించి దీక్షలో ఉన్నా డన్న కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా, ఆయనపై దాడి చేయడం అతని ఆటవిక చర్యకు నిదర్శనమన్నారు. మానవత్వాన్ని మరచి మైక్‌తో తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన మోహన్ బాబు పై హత్యాచార యత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే మోహన్ బాబు, ఇలాంటి చర్యలకు పాల్పడితే విద్యార్థులకు ఎలాంటి విద్యను అందిస్తారో అర్థం చేసుకోవాలని కోరారు. బేషరతుగా మోహన్‌బాబును పోలీసుల అరెస్టు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా పార్లమెంట్ లో ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని జర్నలిస్టు లు కోరారు. లేనిపక్షంలో తమ ఆందోళనలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ వరదరాజులు, కో - కన్వీనర్ జయ ప్రకాష్, సిపిఎం జిల్లా కా ర్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్, మహిళా నాయకురాలు రమాదేవి, ప్రజాసంఘాల నేతలు మణి, దాసరి చంద్ర, విజయ్ కుమార్, కుమారి, సీనియర్ జర్నలిస్ట్ లు కేశవులు, వరదరాజు లు, జయచంద్ర, జయరాజ్, కృపానందరెడ్డి, 7 టీవీ మురళి, దినేష్, కుబేంద్ర, సాక్షి మురళి, బాలసుబ్రమణ్యం, ఉమాశంకర్, నాగరాజు, హేమంత్, అప్పు, వార్త చంద్ర, యాదవేంద్రరెడ్డి, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకుంటే ప్రజలకు మరింత ఉపయోగం

## : ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకే పాలన అందించాలని ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు ప్రవేశపెట్టారని ప్రజలు ఈ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించారు. వికృతి మాలలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబునాయుడు ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలలో కబ్జా కాబడిన భూములు, ప్రభుత్వ భూములు, భూ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు . ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అర్జీలను పరిశీలించి ఆర్డిఓ, తహసీల్దారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో , మండల అధికారులు మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వ అవసరాలకు ఇచ్చిన భూములకు పరిహారం ఇప్పించండి: ఎమ్మెల్యేకు వికృతిమాల రైతుల మొర. విమానాశ్రయ విస్తరణ పనులు కోసం గతంలో వికృతి మాల రైతులు నుంచి ప్రభుత్వం తీసుకున్న భూములకు ఇప్పటివరకు పరిహారం అందలేదని వికృతి మాల రైతులు ఎమ్మెల్యేకి



విన్నవించారు. వికృతమాల రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామస్తులు మాట్లాడుతూ 52 మంది రైతులు విమానాశ్రయం విస్తరణకు భూములు ఇచ్చామని ఇప్పటివరకు తమకు ఎలాంటి పరిహారం అందలేదని పరిహారం త్వరగా ఇప్పించేలా కృషి చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. ఇటీవల వేసిన జగనన్న లేఅవుట్లో వికృతిమాల ప్రభుత్వ అవసరాలు కోసం ఉంచుకున్న భూమిని 82 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారని వైసీపీ నాయకుల పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల నిర్మాణం ఇతర భవిష్యత్ అవసరాల కోసం ఉంచిన భూమిలో 82 మందికి పట్టాలు ఇవ్వడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే బొజ్జల ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి, తహసిల్దారు భార్గవికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కు స్వాగతం పలికిన వారిలో పూల హేమాక్షి తో పాటు గ్రామస్తులు జనార్ధన్, సీతారామయ్య, యుగంధర్, చలపతి, గిరిబాబు, ప్రకాష్, మురళి తదితరులు ఉన్నారు. సమావేశంలో తహసిల్దారు భార్గవి, సీఐ ఎస్ జయచంద్ర, డిప్యూటీ తాసిల్దార్ లు, టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయంలో రిజిస్ట్రార్ పోస్టు కరువు !

**- నష్టపోతున్న వినియోగదారులు**
**- తపాలా కార్యాలయం అధికారుల తీరు పై వినియోగదారుల ఆగ్రహం**

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో రిజిస్టర్ పోస్టులకు స్టిక్కర్లు కరువైన సంఘటన కొనసాగుతోంది.వివరాల్లో కెళితే ప్రజలు లేఖలు,ఇతర సామాగ్రి తపాలా శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టు చేస్తుంటారు.ప్రస్తుతం రిజిస్టర్ పోస్టు కొరకు తపాలా శాఖ కార్యాలయాన్ని ఆశ్రయిస్తే రిజిస్టర్ పోస్ట్ స్టిక్కర్లు లేవనే మాట ఎదురవుతోంది.రెండు నెలలుగా స్టిక్కర్లు కొరతున్నట్టు తపాలా శాఖ అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లిన ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు.తపాలా శాఖ తీరుపై వినియోగదా రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.20 గ్రాముల కవర్‌కు 26 రూపాయలు చెల్లించాల్సి ఉంది. అయితే ప్రస్తుతం స్పీడ్ పోస్ట్ స్టిక్కర్లు అందుబాటులో ఉన్నాయి.అంతే బరువున్న కవరుకు ప్రస్తుతం స్పీడ్ పోస్ట్ స్టిక్కర్ల వెయ్యాలి. ఇందుకు 42 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. వినియోగదారుడు తీవ్రంగా నష్టపోతున్నాడు.ఇదేమని ప్రశ్నిస్తే తమ దగ్గర స్పీడ్ పోస్ట్ స్టిక్కర్లు మాత్రమే అందుబాటులో ఉన్న అంటూ సిబ్బంది చేతలెత్తేస్తున్నారు.చేసేదేమీ లేక వినియోగదారులు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి తపాలా శాఖకు సరిపడా రిజిస్టర్ పోస్ట్ స్టిక్కర్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






# 12 గంటలైనా తెర్చుకోని వ్యవసాయ కార్యాలయం

**- అధికారి కోసం రైతులు ఎదురుచూపు**

వి.కోట, మేజర్ న్యూస్: వి.కోట మండల వ్యవసాయ కార్యాలయం మిట్ట మధ్యాహ్నం అయిన తేరుచుకొని సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం మధ్యాహ్నం 12 గంటలు అయినా తేర్చుకోలేదు. అధికారి కోసం రైతులు ఎదురు చూశారు. వేలపాల లేకుండా విధులు పట్ల వ్యవసాయ అధికారి తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఉదయం 10:30 గంటలకే తెరుచుకోవలసిన కార్యాలయం 12 గంటలైనా తలుపు తీయలేదు. సలహాలు సూచనల కోసం రైతులు ఎదురుచూసి ఉసురుమంటూ వెనుతిరిగారు. రైతుల పట్ల వ్యవసాయ అధికారికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ ఘటన నిదర్శనం.విధులు పట్ల తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్న వ్యవసాయ శాఖ అధికారిక చర్యలు తీసుకొని రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని వారు కోరుతున్నారు.

# రోడ్డుపైన రేషన్ షాపు ... పేదల ప్రాణాలతో చెలగాటం!

**- ఎన్.హెచ్ అధికారుల ఆదేశాలు బేకాతరు**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం రూరల్ ప్రాంతమైన తిరుపతి కాటన్ మిల్లు సమీపంలో జాతీయ రహదారి 71 ఎస్ ఎన్ పురం వద్ద అక్రమంగా రోడ్డు ఆక్రమించి రేషన్ షాప్ నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ రహదారిపై నిత్యం వేల సంఖ్యల భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ క్రమంలో వాహనాలు అదుపుతప్పి రోడ్డుకు అనుకొని ఉన్న రేషన్ షాప్ పైకి దూసుకెళ్తే ఊహించిన ప్రమాదం చోటు చేసుకుంటుంది. ఇంతే కాకుండా ఈ రేషన్ షాప్ పక్కనే ఉన్న రోడ్డు మార్గాన ఓ శీతల పానియా కర్మాగారంకి సంబంధించి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అంతేకాకుండా గతంలో పక్క మండలం అయినటువంటి ఏర్పేడు మండలంలో రైతులపై జరిగిన లారీ ప్రమాదంలో పదుల సంఖ్యలో రైతులు మృతి చెందిన ఘటన విధితమే. మరలా ఇటువంటి ప్రమాదాలకు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని ఈ అక్రమ రేషన్ దుకాణం తొలగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో కూడా ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని గమనించిన జాతీయ రహదారి అధికారులు ఏడాది సెప్టెంబర్ 25వ తారీఖున రేణిగుంట మండల తాసిల్దార్ కి జిల్లా అధికారులకు సంబంధించిన అనధికార నిర్మాణ రేషన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై రేణిగుంట తాసిల్దార్ ని చరవాణిలో వివరణ కోరగా నా దృష్టికి రాలేదు సిబ్బంది ద్వారా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ఘనంగా గీతా జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అధ్యక్షతన గీత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం కర్తవ్య నిర్వహణకు, పాపహరణకు



మార్గమని నిరాశ నిస్పృహల్లో ఉన్నప్పుడు భగవద్గీత ఒక చక్కని ఔషధమని, ప్రతి ఒక్కరు మన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇస్కాన్ నుంచి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విష్ణు ప్రియమాతాజీ, చంద్రబాబు, చిన్నారి లహరి భగవద్గీతలోని పలు విషయాలను సోదాహరణంగా వివరించి ఆధ్యాత్మికవేత్తల అమృత వచనాలను విద్యార్థినిలు ఆలకించారు. ముందుగా శ్రీవారికి పూజా కైంకర్యాలు నిర్వహించి, విద్యార్థినిలచేత ద్వాదశ అధ్యాయంలోని వింశతి శ్లోకాలన్నింటిని పారాయణం చేశారు. అనంతరం గోవింద నామాలు, హరే కృష్ణ మంత్ర జపాన్ని పఠించారు ఈ కార్యక్రమంలో డా. స్నేహలత, డా. జయమ్మ, డా.కల్పన, డా.ధనమ్మ, డా.శారద, విశ్రాంత అధ్యాపకురాలు డా. మీనా కుమారి అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గంట లక్ష్మణ్‌కు ఏబిఆర్ఎస్ఎం సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన అఖిల భారతీయ రాష్ట్రీయ షైక్షిక్ మహాసంఘ్, న్యూఢిల్లీ ఆల్ ఇండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంట లక్ష్మణ్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ శాఖ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి డాక్టర్.ఎన్.బాలసుబ్రమణ్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం జువాలజీ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్.వెంకటసుబ్బయ్య ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంగానెల్లూరు పంచాయితీలో గ్రామ సచివాలయం నందు సూళ్లూరుపేట తహసిల్దార్ ఎస్. నరసింహరావు ఆధ్వర్యంలో బుదవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను మీ గ్రామాల్లో నిర్వహంచడం వలన మీ సమస్యలు పరిష్కారానికి మార్గం చూపిస్తుందని



ఈ రెవిన్యూ సదస్సులో రైతులు మొక్క భూ సమస్యలు ఉన్న అదే విధంగా ఇతర సమస్యలు ఉన్న చట్టపరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తెలుగు దేశం పార్టీ నాయకులు గాడి నారాయణ రెడ్డి, దేవాడి సుదాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలెం పల్లెలో రెవెన్యూ సదస్సు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సు మండల పరిధిలోని పాలెం పల్లి సచివాలయం నందు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాము మాట్లాడుతూ పంచాయతీలో రైతులకు ఏమైనా భూమి సమస్యలుంటే ఈ సదస్సులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి న్యాయ పరంగా వారి సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పనికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# సరస్వతీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహం ఏర్పాటుకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ త్యాగరాజు, వైస్ ఛైర్మన్ సంధ్య చంద్రశేఖర్, యూత్ లీడర్ విజయ్ కుమార్,మిట్టిండ్లు కోళ్లఫారం రాము సహకారం ద్వారా లక్ష రూపాయల ఖర్చుతో పాఠశాల ఆవరణలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలిపారు. పూజ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి,రాములు, తిరుమల రాజు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాళపత్ర గ్రంధాల సంరక్షణ ఓఆర్ఐ లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మన ప్రాచీన వారసత్వ సంపదైన తాళపత్ర గ్రంథాల సంరక్షణకు ఓఆర్ఐ లక్ష్యమని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురిస్తున్న అంతర్జాతీయ జర్నల్ ను ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ



విశ్వవిద్యాలయానికి తలమానికమైన ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రాచీన వారసత్వ సంపద తాళపత్ర గ్రంథాల సంరక్షణకు నిరంతరం శ్రమిస్తుందని, ఎన్నో అపురూపమైన గ్రంథాలు ముద్రిస్తుందని, ఇప్పుడు జర్నల్ 64వ వాల్యూం ప్రచురించిందన్నారు. ప్రాచ్య పరిశోధన సంస్థ ప్రచురించే జర్నల్లో సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషల్లో వ్యాసాలు వుండడం ప్రత్యేకతని, ఈ జర్నల్ దాదాపు 40 దేశాలకు ఎక్సేంజ్ రూపంలో వెళుతుందన్నారు. టిటిడి సహకారంతో సంస్థను మరింతగా అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ పరిశోధన సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, నాన్ టీచింగ్ కార్యవర్గం పి కె సుబ్రహ్మణ్యం, కార్యదర్శి సుబ్రహ్మణ్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్‌బాబు తీరుపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం

**- వి.కోట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన**

**వి.కోట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు అతని అనుచరులు దాడికి నిరసనగా వి.కోట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పాత్రికేయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సినీ నటుడు మోహన్ బాబు విధుల్లో భాగంగా సమాచార సేకరణకు వెళ్లిన మీడియా మిత్రులపై దాడికి తెగబడడం..అసభ్య పదజాలంతో దూషించడం ఆటవిక చర్యగా వర్ణించారు.పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు



చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.మోహన్ బాబుకు వ్యతిరేకంగా మోహన్ బాబు డౌన్ డౌన్,వెంటనే అరెస్టు చేయాలని నినదించారు. కేంద్ర ప్రభుత్వం సత్కరించిన పథకాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న వారిపై దాడిని నాలుగో స్తంభం పై దాడిగా పరిగణిస్తున్నామన్నారు. మీడియా సహాయంతో సెలబ్రిటీ అయిన మోహనబాబు అనంతరం ఆ మీడియా ప్రతినిధులపైనే దాడికి తెగబడడం సిగ్గుచేటు అన్నారు. సినీ నటుని పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ప్రతినిధులు కోరారు. అనంతరం వి.కోట పోలీస్ స్టేషన్లో మోహన్‌బాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వి.కోట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రాజేష్,ప్రధాన కార్యదర్శి గిరిబాబు, ఉపాధ్యక్షులు రోషన్,గౌరవ అధ్యక్షులు దొరస్వామి,సంయుక్త కార్యద ర్శులు సునీల్, బాలకృష్ణ,కోశాధికారి తుకారం, గౌరవ సలహాదారు రాజేంద్ర, ప్రచార కార్యదర్శులు గోపి, అశోక్ సభ్యులు సురేంద్రబాబు, రమేష్ బాబు, సుబ్రహ్మణ్యం, ఫయాజ్ ,సూర్య ప్రకాష్,అన్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన విద్యా ప్రమాణాలే ప్రధానం

**– ఆర్ జెడి శామ్యూల్**

**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈరోజు ఆర్జెడి శామ్యూల్ అకస్మికంగా తనిఖీ చేశారు. సమ్మేటివ్ 1 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను చాలా పకడ్బందీగా నిర్వహిసు_్తన్నట్టు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారిని ప్రశంసించారు. పరీక్షలను ఇలా పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. అదేవిధంగా అన్ని రికార్డులను తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు ఇటీవల జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూనాటి సురేష్ ను వారి పనితీరును ప్రశంసించారు. ఉపాధ్యాయులు మల్లికార్జున, రమేష్ బాబు, రజియా, మురళి, శాంతి పనితీరును ప్రశంసించి సంతృప్తి వ్యక్తం చేశారు.



# కాషాయ జెండాలు పంపిణీ



కార్వేటి నగరం మేజర్‌న్యూస్: కార్వేటి నగరంలో ఈ నెల 13న కార్తీకదీపం, 17వ తేదీన గ్రామ జాతర కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మురళ్ళమ్మ సందర్భంగా ప్రజలకు కాషాయ జెండాలు అందజేశారు. జరగబోయే జాతర, కార్తిక దీపోత్సవం సందర్భంగా హిందుత్వం ఉట్టిపడేలా నగర వీధుల్లో కాషాయ జెండాలు ఉండాలని భావించి జెండాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ మార్కెట్ యార్డ్ కన్వీనర్ నడింపల్లి యువరాజు, హిందూ వాహినీ సంఘటన్ చిత్తూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ నడింపల్లి పురుషోత్తం రాజు, రోహిత్, జోగి హరీష్, మేళం వంశి యాదవ పాల్గొన్నారు.

# మీడియాపై దాడి సరికాదు



**కేవిబి పురం, మేజర్ న్యూస్:** ఒక యూనివర్సిటీ అధినేత సినీ నిర్మాత సినీ నటులు మరియు మంచు మోహన్ బాబు నిన్నటి రోజున మీడియా పైన దాడి చేయడం దురుసుగా ప్రవర్తించడం సరియైన విధానం కాదు దీన్ని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఖండించారు ఈ సంద్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ మీడియా సమాజానికి ప్రతి బిందువు అలాంటి మీడియా వ్యక్తిని కొట్టడం సరికాదు ప్రతి ఒక్కరూ దీనిపై స్పందించాలి వ్యక్తిగతంగా నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను గాయనికి గురైన వ్యక్తి త్వరగా కోలుకోవాలని మెరుగైన వైద్యం అందించాలి అని ప్రభుత్వమును కోరుకుంటూ ఆరోగ్యంతో మళ్లీ ఆ వ్యక్తి మీడియా విభాగంలో పనిచేయాలని కోరుకుంటున్నాను.

# చిట్టెడు గ్రామంలో పోలేరమ్మ జాతర



**కోట, మేజర్ న్యూస్:** మండలంలోని చిట్టేడు గ్రామంలో పురాతన కాలం నుంచి ప్రతి ఐదు సంవత్సరాలకు శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న గ్రామ దేవత శ్రీ చిట్టేట్టమ్మ దేవతకు గ్రామ పొంగళ్ళు అంకమ్మ మహాలక్ష్మమ్మ చెంగాలమ్మ బంగారమ్మ దేవతామూర్తుల గ్రామ పొంగళ్ళు, దిష్టి తీర్పులు నిర్వహించి ఈరోజు ఉదయం శ్రీ పోలేరమ్మ దేవతను పోలేరమ్మ మిట్ట వద్ద నిలుపు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు రాజకీయ నాయకులు అమ్మవారికి కానుకల సమర్పించి దర్శించుకోవడం జరిగింది. చిట్యాల గ్రామంలో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవం అనేది పూర్వకాలం నుండి చాలా పవిత్రంగా నిర్వహించడం జరుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో పంటల తర్వాత పోలేరమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీ, అయితే ఒక చిటికెడు గ్రామంలో మాత్రం వరి నాట్లు నాటిన తర్వాత అమ్మవారిని నిలిపి జాతర మహోత్సవం నిర్వహిస్తారని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ దీపాలంకరణ మధ్య అమ్మవారిని ఊరేగిస్తూ మేళ తారాలతో అమ్మవారికి నైవేద్యాల సమర్పించి భక్తులు వారి భక్తిని చాటుకున్నారు.

## ఘనంగా భారతీయ భాషా వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారతీయ భాషా వేడుకలను బుధవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ హాజరై మాట్లాడారు. మాతృభాషను సంరక్షించి భావితరాలకు అందించి భారతదేశం వివిధ భాషలను పరిరక్షించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆంగ్ల విద్య ఉద్యోగం కోసం మాత్రమే అని, మాతృభాష మన జీవితం, సంస్కృతి అని తెలిపారు. చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి జన్మదిన సందర్భంగా భారతీయ భాషా వేడుకను జరుపుకుంటున్నామని తెలియజేశారు. ప్రపంచంలో భారతదేశం విభిన్న సంస్కృతి, సాంప్రదాయ, సమైక్య సమ్మేళనం అని తెలిపారు. ఇందులో భాగంగా బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు సాంప్రదాయపు దుస్తులు ధరించి తెలుగు సంస్కృతిని చాటారు. తెలుగు భాష, భారతదేశ వివిధ భాషలకు సంబంధించిన వస్త్రధారణతో సంగీత, నృత్య ప్రదర్శనలు గావించారు. ఈ కార్యక్రమంలో డీన్, స్టూడెంట్ అఫైర్స్, ప్రొఫెసర్ జె.కాత్యాయని, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరికలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో నున్నటి వంటి ఏకాంబర కుప్పం వైసీపీ కు చెందిన దయాలన్ అతని అనుచరులు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వారిని కండువా కప్పి ఆహ్వానించారు.

## ఎంపిడిఓకార్యాలయం ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలి : ఎంపీపీ

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** నాయుడుపేట లోని ఎంపీడీవో కార్యాలయ ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఎంపిడిఓ కె. సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మనోజ్, సిబ్బందితో కలసి కార్యాలయం ఒక ద్వారం వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయం ముఖ ద్వారం వద్ద భారీ గుంతలు ఏర్పడి,వర్షపు నీటితో బురదమయంగా ఉండడంతో కార్యాలయానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఒక ద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.





## రాధాకృష్ణుల, గోమాతలకు ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య ఆశీస్సులతో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి వారి ఆశీస్సులతో గీతా జయంతి సందర్భంగా శ్రీ రాధా కృష్ణు లకు, గో మాతలకు ప్రత్యేక పూజ నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమతుల ఎరువుల ద్వారా పంటలలో అధిక దిగుబడి సాధించవచ్చును

**పాకాల, మేజర్‌న్యూస్:** రైతులు తన పొలంలో సమతుల ఎరువులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని, డి ఆర్ సి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. పాకాల మండలంలో కే వడ్డేపల్లి రైతు సేవకేంద్రం నందు, జల వనరుల కేంద్రం తిరుపతి వారు పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకి సమతుల ఎరువులను రైతులు పాటించడం ద్వారా పంటలలో అధిక దిగుబడులను , భూసార సంరక్షణను, అవశ్యకతను గూర్చి రైతులకు వివరించారు. అలాగే వరి, మామిడి పంటలలో పాటించవలసిన సాంకేతికత పద్ధతులను గూర్చి తెలియజేయడం జరిగింది. ఈ రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణుగోపాల్, విస్తరణాధికరి రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు కౌశిక్ రైతులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాలో 19 మందికి ఉద్యోగాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా బుధవారం స్థానిక పుంగనూరు ప్రభుత్వ ఐ. టి. ఐ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 1 9 ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో యన్. శ్రీనివాసులు రెడ్డి ప్రిన్సిపాల్, ఎంప్లాయ్మెంట్ ఆఫీసు తరుపున కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి. సుబ్రహ్మణ్యం, వి. సిసింద్రి తదితర అధికారులు పాల్గొనారు.




## ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. అకరంపల్లి గవర్నమెంట్ హై స్కూలులో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్మ, అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి పాల్గొని ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ డిసెంబర్ 6 నుంచి 8 వరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రజల రక్షణకై కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం కానీ వాటిని రెవిన్యూ సదస్సుల ద్వారా గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు బృందంతో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వచ్చిన తమ భూములుకు సంబంధించిన సమస్యలను భూ యజమానులు అధికారులు దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గ్రామ మండల స్థాయి ప్రజా ఫిర్యాదులను పర్యవేక్షించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అధికారులు నిర్దేశించిన సమయంలో దరఖాస్తుల స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు. అన్ని పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టల్ లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, మన్యం శ్రీనివాసులు, కుమారేమ్మ, చేజర్ల మనోహర్ ఆచారి, సుబ్బు యాదవ్, ఆ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.



## భగవద్గీత పఠనం వ్యక్తిత్వ వికాసానికి ఊతం : లీలా పారాయణ దాస్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత సకల శాస్త్రాల సమాహారమని, వైరాగ్యం ఆవరించినపుడు కార్యోన్ముఖుణ్ణి చేసి ఉపశమనం అందించే గొప్ప అద్భుత గ్రంథమని భగవద్గీత పఠనం వ్యక్తిగత వికాసానికి ప్రేరణగా నిలుస్తుందని ఇస్కాన్ ఆలయ సంచాలకులు ప్రజా సంబంధాల అధికారి లీలా పారాయణ దాస్ అన్నారు. శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం భగవద్గీత ఆవిర్భావ దినోత్సవం 'గీతా జయంతి'ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీలా పారాయణ దాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. యువతలో కర్తవ్య నిర్వహణకు పురిగొల్పి వ్యక్తిత్వ వికాసానికి ప్రేరణగా నిలిచేదని, ప్రస్తుత తరుణంలో రకరకాల ఉద్రేకాలకు లోనౌతున్న యువత వాటికి భగవద్గీత ప్రేరేపిస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో రకరకాల ఉద్రేకాలకు లోనౌతున్న యువత వాటికి దూరమవ్వటానికి చిత్తశుద్ధితో ఆచరించవలసిన నియమావళి భగవద్గీత.అన్నారు. గౌరవ అతిథి విశ్రాంతి ఉపాధ్యాయులు కందమూరి శేషయ్య మాట్లాడుతూ మానసిక రుగ్మతలు, అంతర్గత ఆందోళనలతో సతమతమౌతున్న నేటి మానవాళికి భగవద్గీత సారాంశం విజ్ఞానం సాంత్వన చేకూర్చి మనసును నిర్మలంగా చేయగలదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, సి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ భగవద్గీత శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి అందించిన ఎంతో అమూల్యమైన సంపదని, కేవలం గ్రంథ పాఠనంతో సరిపెట్టుకోకా నిత్య జీవితంలో ఆచరించాలన్నారు. భగవద్గీత పద్దెనిమిది అధ్యాయాల వికాస గ్రంథంలోని పన్నెండవ ఆదాయం భక్తియోగంలోని శ్లోకాలను, అధ్యాపకులు డా. కె.వేంకట రమణమ్మ, డా.వి.ప్రసన్న లక్ష్మీ, కె.యమున ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పారాయణం చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ దాస్, ఇస్కోన్, అధ్యాపకులు, వై.గంగాధర్ రావు, పి. ప్రియవర్ధన బాబు, డా సి.శ్రీనివాసుల నాయుడు, కె. సోమశేఖర్, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, ఈ.లోకేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజల దాహార్తి తీర్చడమే తన లక్ష్యం-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజల దాహార్తి తీర్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలం వీరకనెల్లూరు పంచాయితీలో తాగునీటి బోర్లు చెరువులో మునిగిపోవడంతో ఆ పంచాయతీలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దీనిని గమనించిన ఎమ్మెల్యేయుద్ధ ప్రాతిపదికన నూతన బోరును డ్రిల్లింగ్ చేపించారు. బుధవారం బోరులో నీరు సమృద్ధిగా పడడంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సు



**వాకాడు, మేజర్ న్యూస్:** రైతు భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టిందని, రైతులందరూ వెంటనే భూ సమస్యలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముట్టెంబాక, జువ్వి నట్టు పంచాయతీ గ్రామాల్లో తహశీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు కార్యక్రమం పెట్టారని, ఈ కార్యక్రమం ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరిస్తారని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, భూ సమస్యల మీద 15, సర్వే కొలతలకు ఒక దరఖాస్తు వచ్చాయన్నారు, జువ్వి నట్టు నుండి భూ సమస్యల మీద పది అర్జీలు వచ్చాయన్నారు, వెంటనే భూ సమస్యల పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, సర్పంచులు నల్లారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ ద్వారకనాథ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అఖిల్ యాదవ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## భూ సమస్యలకు రెవెన్యూ సదస్సు మంచి అవకాశం : మాజీ ఎంపీ నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు రైతు లకు మంచి అవకాశమని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.మండలంలోని చిల్లకూరు సచివాలయం నందు ప్రభుత్వ ఆదేశాలు మేరకు తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎవరు భూములు ఎవరు సర్వే చేసారో తెలియని పరిస్థితి ఉనిందన్నారు.ఎన్నికల ముందు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న రైతులు అందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌ప్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవెన్యూ అధికారి వంశీ కృష్ణా, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, సీనియర్ టీడీపీ స్థానిక నాయకులు పాపాడి రాజారెడ్డి,నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి, సిద్దలయ్య నాయుడు, వేణు రెడ్డి, పాలచురు సుబ్బరామయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏడు గంగమ్మలు జాతర





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా ముక్కంటి సన్నిధిలో మునీశ్వర్లకి దేవతామూర్తులకు స్వాగతం పలుకుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒకేరోజు ఏడుగంగమ్మలు జాతర డిసెంబర్‌లో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహిస్తున్న గంగ జాతరకు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం తరపున సారే అందించ డం స్థానికులు కమిటీ సభ్యులు నిర్వహణలో ఏడు ప్రాంతాల్లో వివిధ రూపాల్లో చప్పరాలపై విద్యుత్ వెలుగులు. కాంతులతో భక్తులను ఆకట్టుకునే విధంగా వివిధ రూపాల్లో అమ్మవారు కొలువు తీరారు. బుధవారం తెల్లారి జామున ఏడుగంగమ్మలు ఆలయం నుంచి బయ లుదేరి పెండ్లి మండపం గంగమ్మ పొన్నాలమ్మ. గాంధీ వీధి చెందిన అమ్మవారు అంకమ్మ. కొత్తపేటలో భువనేశ్వరి దేవి అలంకరణ రూపంలో అమ్మవారు. బేరి వారి మండపం ముత్యాలమ్మ, సన్నిధి వీధి గాలిగోపురం వద్ద అంకాలమ్మ, బాపన వీధి గంగమ్మగా నల్ల గంగమ్మగా ప్రత్యేక చప్ప రాలపై అమ్మవారు కొలువుదీరారు. దీంతో జాతర పరిష్కరించుకొని శ్రీకాళహస్తి డిఎస్పి ఆదే శాలు మేరకు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వీధుల్లో చక్కటి ఏర్పాట్లు పోలీసు లు చేపట్టారు. స్థానిక పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్లను దర్శించు కున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో పండగ వాతావరణం నెలకొన్నది. శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని మండలాలు నుండి ప్రజలు గంగ మ్మలను దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం సిబ్బంది. శ్రీకాళ హస్తి పోలీస్ యంత్రాంగం ప్రతి గంగమ్మ దగ్గర ప్రతిష్టమైన బందో బస్తు కల్పించారు. భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలక్కుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. రాజకీయ నాయకులు. ప్రజాప్రతినిధులు ఏడు గంగమ్మలను దర్శించుకున్నారు.

**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ గంగమ్మలు పేర్లు వివరాలు**

పెళ్లిమండపం గంగమ్మ పొన్నాలమ్మ
బేరివారి మండపం ముత్యాలమ్మ
పూసల వీధి గంగమ్మ నల్ల గంగమ్మ
సన్నిధి వీధి గంగమ్మ అంకాలమ్మ
బాపన వీధి గంగమ్మ కావమ్మ
గాంధీ వీధి గంగమ్మ అంకమ్మ
కొత్తపేట గంగమ్మ శ్రీభువనేశ్వరి



# చిత్తూరు అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**నగరంలో 29.21లక్షలతో ఆరు బోర్లు, మోటార్లు ప్రారంభం**
**అందుబాటులోకి రూ.1.20కోట్ల విలువైన పెద్ద స్వీపింగ్ యంత్రాలు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర అభి వృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. ప్రజల సమస్యలు పరిష్క రించడం కోసం కృషి చేస్తున్నామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నగరంలో నీటి సమస్య పరిష్కరించడం, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించడంలో భాగంగా బుధవారం నగరంలో ఆరు ప్రాంతాల్లో వేసిన రూ. 29.21 లక్షల విలువైన బోర్లను, రూ. 1.20 కోట్ల విలువైన పెద్ద స్వీపింగ్ యంత్రాలు కలిగిన వాహనాలను ఎమ్మెల్యే ప్రారం భించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో నీటి సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా 20కి పైగా బోర్ల వేసి మోటార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గడిచిన ఐదేళ్లతో పోలిస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించడంలో భాగంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెండు పెద్ద స్వీపింగ్ యంత్రాలు తెప్పించామన్నారు. వీటి ద్వారా మెయిన్ రోడ్లను సులభంగా.. వేగంగా.. శుభ్రం చేయవచ్చని వివరించారు. చిన్నపాటి వీధుల్లో చెత్త సేకరణ కోసం మూడు ఈ-ఆటోలను ప్రారంభించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం మరిన్ని వాహనాలను తెప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బుధవారం నాటి కార్యక్రమంలో 6వ వార్డు పరిధిలో కనికాపురం, 22వ వార్డు తేనెబండ పరిధిలో జీఎంఆర్ గార్డెన్, గంగా కాలనీ, 18వ వార్డు పరిధిలో కెప్టెన్ స్ట్రీట్, సావిత్రమ్మ కాలేజ్, పీవీకేఎన్ కాలేజ్ లో బోరు, మోటార్లను తరలించారు. నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ఆయా ప్రాంతాల్లో స్థానిక మహిళలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మమేకమై.. ఆప్యాయంగా వారి యోగక్షేమాలను, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహ సింహులు, మాజీ ఎమ్మెల్యే ఎ.ఎస్.మనోహార్, సహాయ కమిషనర్‌ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, వార్డు ఇన్చార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎంఈ సర్వేను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో జరుగుతున్న చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఆన్లైన్ నమోదు ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం బాలాజి కాలని, టౌన్ క్లబ్ తదితర ప్రాంతాల్లో సచివాలయం కార్యదర్శులు నిర్వహిస్తున్న ఈ నమోదు ప్రక్రియను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉద్యమ్" అనే పోర్టల్ ద్వారా చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వాహకులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ఉద్యమ్ పోర్టల్ నందు మీ వివరాలను నమోదు చేసుకోవడం వలన వివిధ చిన్న, మధ్య తరగతి ప్రభుత్వ పథకాలు, రాయితీలు సులభంగా పొందవచ్చు అన్నారు. మీ యొక్క పరిశ్రమల నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు.



తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు సులభంగా పొందేందుకు వీలుంటుందని, ప్రభుత్వ టెండర్లకు అర్హత పొందవచ్చునన్నారు. అలాగే తక్కువ విద్యుత్ బిల్లులు, పన్నులు నమోదు అవుతాయని అన్నారు. ఈ ఉద్యమ్ నమోదు కొరకు మీ ఆధార్ కార్డు, యజమానులు, భాగ స్వాములు, డైరెక్టర్లు, పని చేస్తున్నవారు, పాన్ కార్డ్, మీ పరిశ్రమ పేరు, మీ బ్యాంక్ ఖాతా నెంబరు తదితర వివరాలను అందించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే నిర్వహిస్తున్న తమ సచివాలయం కార్యదర్శులకు చిన్న, మధ్యతరగతి పరిశ్రమల యజమానులు సహకరించాలన్నారు. ఉద్యమ్ పోర్టల్ నమోదు ప్రక్రియ వలన కలిగే లాభాలను వారికి చెప్పి, ఆన్లైన్లో వారి వివరాలు నమోదు చేయాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు బాబు, సచివాలయం కార్యదర్శులు సురేష్, లోకేష్ ఉన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## అలరించిన తోటి వేషం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో గంగ జాతర చాటింపు మంగళవారం అర్ధరాత్రి నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాటింపు అనంతరం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి సుబ్రమణ్యం రాజు వారి బృందంతో తోటి వేషం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు యాదవ్ అన్నారు. కేఎం పురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించారు. 106 వ బూతు నందు క్లస్టర్ ఇంచార్జ్ మరియు ఆంధ్ర రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి మాదిరాజు జనార్ధన రాజు, మాదిరాజు మురళీకృష్ణంరాజు కార్వేటి నగరం మండల డేటా అబ్జర్వర్ కిషోర్, బూత్ లీడర్ ధనంజయరాజు, ముని కుమార్ రాజు, చంద్రమోహన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం లోని కత్తిరి పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో చంద్రమౌళి తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ వర్షాలకు పూర్తిగా రికార్డులు దెబ్బతిందని మందులు పూర్తిగా తడిసిపోయిందని వెంటనే ఆరోగ్య కేంద్రానికి ప్రత్యామ్నాయ భవనం మంజూరు. వర్షం వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు ద్వారా భూ సమస్యల పరిష్కారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కారం దొరుకుతుందని మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటి నగరం మం డలం కొటార్వేడు రెవిన్యూ గ్రామంలో రెవె న్యూ సదస్సు నిర్వహించారు. దారి సమస్య భూపట్టాదారులకు సంబంధించి సమస్యలు పరిష్కారం చూపుతామన్నారు. ఈ సదస్సులో ఐదు అర్జీలు వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, ఆర్ఐ కిరణ్ కుమార్, మండల సర్వేర్ బాబు, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్, వీఆర్వో సురేష్ బాబు, నవీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు పంటలకు బీమా చేసుకోండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో రైతులు పంటలకు సంబంధించి బీమా చేసుకోవాలని వ్యవసా య శాఖ అధికారులు హేమలత అన్నారు. మండలం లోని కొల్లాగుంట పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడు తూ పండించిన పంటలకు బీమా చేసుకుంటే వర్షం వల్ల దెబ్బతింటే వాటికి ప్రభుత్వం నష్టపరి హారం చెల్లిస్తుందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా నాగూరు మీరా స్వామి గందోత్సవం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ తూర్పు వీధి బస్టాండ్ వద్ద వెలసిన నాగూర్ మీరా స్వామి దర్గాలో గంధోత్సవం సందర్భంగా ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ తులసిరాం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గ్రంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధాన్ని వారి ఇంటి వద్ద నుంచి దర్గా వరకు పక్కీర్లతో విన్యాసాలతో గంధం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### కలెక్టర్ గారు....శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే పీఏగా వ్యవహరించిన

# ప్రభుత్వ ఉద్యోగిపై విచారణ జరపండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** 2019 నుండి 2024 సంవత్సరం వరకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే పిఏగా పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగిపై విచారణ జరిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని మండలాలు ప్రజలకు న్యాయం చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం మేధావులు. ప్రభుత్వ ఉద్యోగి బాధితులు జిల్లా కలెక్టర్. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకు ఫిర్యాదులు ఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు. ఇతను ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా వివిధ మండలాలలో ప్రభుత్వ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించారు. ప్రభుత్వ భూములు. గుంటలు. రోడ్డు పోరంబోకులు. అసైన్మెంట్ భూములు. రాజీవ్ నగర్ లో ప్రభుత్వ భూములు. ఇంటి స్థలాలు విక్రయించి కోట్ల రూపాయలు సంపాదించారు. ఇతను ఐదు సంవత్సరాలు కాలంలో అనేక తప్పిదాలకు. మోసాలకు పాల్పడ్డాడు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో పిచ్చాటూర్ రోడ్డు ఇరు వైపులా రోడ్డు పోరంబోకు భూమిలో దొంగ పట్టాలు సృష్టించి రెవెన్యూ అధికారులకు సంబంధం లేకుండా ఇతర ప్రాంతాలు వారికి విక్రయించి మోసం చేసి లక్షలు రూపాయలు సంపాదించారు అని చర్చించు కుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి మండలం నుండి ఇతను పై పలు అభియోగాలు రాతపూర్వకంగా ప్రస్తుత శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఇతను వైయస్సార్ పార్టీ అభివృద్ధికి ఖర్చు పెట్టాను అని బహిరంగ చెబుతున్నాడు. ప్రభుత్వ భూములు. ఇంటి స్థలాలు అధికార దాహంతో కబ్జాలు చేసి. దొంగ పట్టాలు సృష్టించి. వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే చెప్పాడు అని కోట్ల రూపాయలు సంపాదించి నిరుపేదలను. ప్రభుత్వాలను మోసం చేశాడు. ఉపాధ్యాయుడిగా పనిచేసే వ్యక్తి నీతికి జాతికి మారు పేరుగా ఉండాలి. అలా కాకుండా రాజీవ్ నగర్ లో ఇంటి పట్టాలు రోడ్డు పోరంబోకులు భూములు అక్రయించి లక్ష రూపాయలు సొమ్ము చేసుకోవడం జరిగింది. ఇతనపై తిరుపతి జిల్లా కలెక్టర్. విద్యాశాఖ అధికారి శాఖాపరమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం పలు గ్రామాలు ప్రజలు కోరుతున్నారు. ఇతను శ్రీకాళహస్తి మండలం. రేణిగుంట మండలం. ఏర్పేడు మండలం. తొట్టంబేడు మండలలలో పరిశ్రమలకు. ఇందిరమ్మ గృహాలకు. జగనన్న కాలనీలకు భూములు కోల్పోయిన రైతులకు దగ్గర బెదిరించి దబాయించి కేసులు పెడతామని బెదిరించి వారికి అకౌంట్లో పడిన డబ్బులను లాక్కోవడం జరిగింది. పూర్తిగా రైతుకు చెల్లించకుండా నావల్ల మీ భూములకు రేటు పెరిగిందని. సగం డబ్బులు మాకు ఇవ్వాలని. గతంలో పని చేసిన రెవెన్యూ అధికారులు. పోలీసులు. వైయస్సార్ పార్టీ కార్యకర్తల ద్వారా రైతులను బెదిరించి ప్రభుత్వం ఇచ్చిన పరిహారం డబ్బులను లాక్కోవడం జరిగింది. ఇతను ప్రజా సమస్యలు. ప్రజలిచ్చిన అర్జీలు పరిష్కారం చేయకుండా అర్జీలు బుట్ట దాకాలు చేసి ధనార్జనే ధ్యేయంగా పనిచేశాడు. ఇతను చెప్పే మాటలకు. చేసే పనులకు ఏమాత్రం పొంతనలేదు. జిల్లా కలెక్టర్. డీఈఓ సమగ్రమైన విచారణ జరిపితే ఈ ప్రభుత్వ ఉద్యోగి గత ఐదేళ్ల కాలంలో చేసిన పాపాలు. మోసాలు మొత్తం బయటికి వస్తాయని శ్రీకాళహస్తి నియోజకవర్గం మేధావులు కోరుతున్నారు. ఎమ్మెల్యేకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఈ ప్రభుత్వ ఉద్యోగిపై పలు అభియోగాలు రాతపూర్వకంగా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

## ఒంటరి వృద్ధురాలికి చేయూత

- మానవత్వం చాటిన తెలుగుదేశం నేత సాజిద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మానవత్వం పరిమళించింది. మానవహక్కుల దినోత్సవం రోజు చేయూతనందించింది. ఎవరూ లేని వృద్ధురాలికి వెలుగునిచ్చింది. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో 17వ వార్డుకు చెందిన కలీబీ అనే వృద్ధురాలు ఒంటరిగా నివశిస్తోంది. తోడూనీడా ఎవరూ లేని ఆ వృద్ధురాలి పరిస్థితి రోజు గడవడం కష్టం. విద్యుత్ బిల్లు చెల్లించలేక కరెంటు సర్వీసు కూడా తీసుకోకుండా కటికచీకటిలో జీవనం కొనసాగిస్తోంది. ఒక రోజు కాదు రెండు రోజులు కాదు ఏకంగా ముప్పై ఐదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. ఈ వార్డు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు సాజిద్. అర్షద్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. పట్టణ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆదేశాలతో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి చేపట్టారు. ఈ సందర్భంగా కలీబీ కష్టాలను చూసి చలించిపోయారు. 35 ఏళ్లుగా విద్యుత్ లేకుండా కటిక చీకట్లో ఒంటరిగా ఇంట్లో గడుపుతోందనే విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే తన సొంత ఖర్చులతో విద్యుత్ మీటరను ఏర్పాటు చేయడంతోపాటు ప్రతినెలా కరెంటు బిల్లు తానే చెల్లిస్తానని ఆమెకు హామీ ఇచ్చారు. ఇలా ఆ ఒంటరి వృద్ధురాలి చీకటి ఇంటిలో మానవ హక్కుల దినోత్సవం రోజున వెలుగులు వచ్చాయి. సాజిద్ అర్షద్ మానవత్వాన్ని వార్డు ప్రజలతోపాటు టీడీపీ నాయకులు పలువురు అభినందించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ

: నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**వాకాడు, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వెంకటగిరి వైసీపీ ఇన్చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వాకాడు లో నేదురుమల్లి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకు పథకాలను తుంగలో తొక్కేసారన్నారు, వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలంలోని వైకాపా నాయకుడు చిరంజీవి పై , అ క్రమ కేసు పెట్టారన్నారు, బెదిరింపు కాల్ కూడా చేశారన్నారు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు, నిర్ధారణ సాక్ష్య ఆధారాలతో కేసు నమోదు చేయాలన్నారు, అలాకాకుండా బెదిరించిన వైకాపా కార్యకర్తలకు అక్రమ కేసులు బనాయించిన ఊరుకునేది లేదని, న్యాయవ్యవస్థ మీద నమ్మకం ఉందని మర్చిపోవద్దు అని కూటమి నాయకులకు ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకు ఏ పథకాలకు అమలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని రామ్ కుమార్ రెడ్డి విమర్శించారు, తమ నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జనంలోకి రానున్నారని తెలియడంతో కూటమి ప్రభుత్వానికి వణుకు పుట్టిందన్నారు.

## గ్రామస్థాయిలో భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే వేదిక రెవెన్యూ సదస్సులు

- స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే వేదిక రెవిన్యూ సదస్సు అంటూ దొరవారిసత్రం మండల రెవెన్యూ సదస్సు స్పెషల్ ఆఫీసర్ ఓ.,శ్రీధర్ అన్నారు. ఆయన బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లి పంచా యతీలో జరిగిన రెవెన్యూ సదస్సు లో పాల్గొన్నారు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల చెంతనే రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందని దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తు దని తెలిపారు. అనంతరం తహసిల్దార్ శైలకుమారి మాట్లాడుతూ,మ్యుటేషన్,భూసర్వే కు సంబంధించి పలు అర్జీలు రెవెన్యూ సదస్సులో రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మోదుగుల ప్రవీణ్ రాయల్, వీఆర్వో యుగంధర్ సర్వేర్ నాగరాజు, రవీంద్ర నాయుడు రెవెన్యూ సిబ్బంది రైతులు పలుశాఖ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మున్సిపల్ దుకాణాల అద్దె సకాలంలో చెల్లించాలి : సహాయ కమిషనర్ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగరంలోని మున్సిపల్ దుకాణాల కు సంబంధించిన అద్దె సకాలంలో, సక్రమంగా చెల్లించాలని సహాయ కమిషనర్ ఏ ప్రసాద్ దుకాణాదారులకు సూచించారు. కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు బుధవారం సాయంత్రం నగరంలోని జైహింద్ కాంప్లెక్స్, కస్తూరిబా మున్సిపల్ కాంప్లెక్సులలో దుకాణాల అద్దె వసూళ్లు చేపట్టారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ దుకాణాదారులు అద్దె బకాయిలను సత్వరం చెల్లించాలన్నారు. అద్దె చెల్లించని దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. నగరంలోని అన్ని మున్సిపల్ కాంప్లెక్స్‌లకు సంబంధించి దీర్ఘకాలికంగా అద్దె బకా యిలు ఉన్న దుకాణాదారులకు నోటీసులు ఇవ్వాలని రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్వోలు గోపాలకృష్ణ వర్మ, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఐ దొరై, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



